దోమల నియంత్రణకు చర్యలు



ఫాగింగ్ యంత్రాలతో ఎంటమాలజీ అధికారులు, కార్పొరేటర్ మహేందర్

కూకట్‌పల్లి, మే 23(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ పరిధిలో దోమల బెడద అధికంగా ఉంది. మైసమ్మచెరువును ఆనుకుని ఉన్న చాలా కాలనీల్లో సాయత్రం అయిందంటే ఇళ్ల తలుపులు తెరవలేని పరిస్థితి ఉంది. చెరువులో గుర్రపుడెక్క ఉండటంతో పాటు పైభాగంలో ఉన్న కాలనీల నుంచి వస్తున్న మురుగునీరు చెరువులో కలుస్తుండటంతో దోమల బెడద తీవ్రంగా ఉంటుందని జనతానగర్ కాలనీవాసులు చెబుతున్నారు. దీంతో స్పందించిన ఎంటమాలాజీ అధికారులు మూసాపేటలో ఫాగింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దోమల నియంత్రణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పేర్కొన్నారు.

ఏసీపీ నరేశ్‌రెడ్డికి శుభాకాంక్షలు



ఏసీపీ నరేశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, మే 23(ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన పింగళి నరేశ్‌రెడ్డిని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మందడి సుధాకర్ రెడ్డి, మహ్మద్ ఖాజా, టెంపుల్ కమిటీ మాజీ చైర్మన్ ఎలిజాల యాదగిరి, మహ్మద్ బాబా, రాంచందర్‌ముదిరాజ్, సింగజోగి రామేశ్వర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి



బంగారు మైసమ్మ గుడి వద్ద రోడ్డు దుస్థితి

అల్లాపూర్, మే 23(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని కాలనీలలో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అల్లాపూర్ ప్రధాన రహదారి నుంచి న్యూ అల్లాపూర్ మీదుగా పద్మావతి నగర్, సర్వే నెం.18కు వెళ్లే మార్గంలో బంగారు మైసమ్మ దేవాలయ సమీపంలో (కరెంట్ ఆఫీస్ వీధి) రోడ్డు ధ్వంసం అయింది. చిన్నపాటి వానకే నీరు నిలుస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేస్తున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు దృష్టి సారించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

అవగాహన కల్పించినా మారని తీరు

- రోడ్లపై చెత్త వేయకుండా అనేక చర్యలు తీసుకుంటున్న అధికారులు
- పట్టించుకోని కొందరు ప్రజలు
- మెరుగుపడని పారిశుధ్య నిర్వహణ
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు

కూకట్‌పల్లి, మే 23(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్‌లో రోడ్లపై చెత్తవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. అయితే ప్రజలు సహకరించకపోవడంతో పారిశుధ్య అధికారుల కృషి నీరుగారిపోతోంది. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో చాలాచోట్ల చెత్త వేసే స్థలాలను గుర్తించి అక్కడ రంగవళ్లలు వేయడంతో జనాల్లో కాస్త మార్పు మొదలైంది. ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే అది ఎన్నో రోజులు కొనసాగలేదు.

ఆస్‌బెస్టాస్ కాలనీలో..

ఆస్‌బెస్టాస్ కాలనీ ప్రధాన రోడ్డులోని నాలా సమీపంలో ఉన్న ఖాళీ స్థలంలో కాలనీవాసులు ఎప్పుడూ చెత్త వేస్తుండేవారు. దాంతో అధికారులు స్పందించి చెత్త నివారణ కోసం పలు చర్యలు తీసుకున్నారు. కొన్ని చోట్ల మైకొసెట్‌తో పాటు సీసీ కెమెరా ఏర్పాటు చేసి చెత్తవేయరాదు అంటూ అవగాహన కల్పించడంతో జనాల్లో కాస్త మార్పు వచ్చింది. అలాగే మరికొన్ని చోట్ల రంగవళ్లలు వేస్తూ చెత్త నివారణకు కృషిచేశారు. అయితే ఆస్‌బెస్టాస్ కాలనీ ప్రధాన రోడ్డులో రంగవళ్లలు వేసిన స్థలంలోనే మళ్లీ చెత్త వేయడం ప్రారంభించారు. దాంతో చెత్తలో ఉన్న ఆహారం కోసం వీధికుక్కలు చెత్తకుప్పలను చిందరవందర చేస్తుండటంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఈ దారిలో వెళ్తున్న వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తీసుకున్న చర్యలతో కొంతమేర ఉపశమనం కలిగినా తిరిగి జనాలు చెత్త వేయకుండా ఉండేలా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టాస్ కాలనీలో రోడ్డు పక్కన వేసిన చెత్త

ఎప్పుడూ ఇన్‌చార్జిలేనా?

- బాలానగర్ పీహెచ్‌సీ ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్‌గా విజయనిర్మల బాధ్యతలు
- పూర్తిస్థాయిలో అందుబాటులో లేని వైద్యులు
- ఇబ్బందులు పడుతున్న రోగులు
- వైద్యశాఖ మంత్రికి విన్నవించినా పట్టించుకోని వైనం



బాధ్యతలు చేపట్టిన డా. విజయనిర్మలను సత్కరిస్తున్న సిబ్బంది

బాలానగర్, మే 23(ఆంధ్రజ్యోతి): బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్‌గా డా. విజయనిర్మల శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన డా. వినోద్ జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి బదిలీ కావడం, ఆ తరువాత ఇన్‌చార్జిగా వచ్చిన డా. పద్మజ సెలవులపై వెళ్లడంతో ఆమె స్థానంలో మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న డా. విజయనిర్మలను అధికారులు బాలానగర్‌కు బదిలీ చేశారు.

ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు అవసరం

బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. అయితే బదిలీపై వచ్చిన డా. మమతను కూకట్‌పల్లి ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేయడంతో ఆమె స్థానంలో ఇప్పటి వరకు అధికారులు ఇన్‌చార్జిలనే నియమిస్తూ వచ్చారు. దీంతో ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ ఎవరో తెలియక సరైన వైద్యం అందక ఇబ్బందులు పడాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి రూ.లక్షల్లో ఖర్చు చేసే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఇక్కడ కూడా తమకు సరైన వైద్యం అందడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలానగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా హాజరైన వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆరోగ్య కేంద్రానికి వైద్య సిబ్బంది లేరని వినతిపత్రం అందజేసినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రోగులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్ అధికారుల నూతన ఫోన్ నంబర్లు

ఓల్డుబోయినపల్లి, మే 23(ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ బోయినపల్లి డివిజన్ అధికారుల ఫోన్ నంబర్లు మారినట్లు డీఈ గోపాల్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇకపై విద్యుత్ సేవల కోసం కొత్త నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని బాలానగర్, ఆర్‌నగర్, బోయినపల్లి (మూడు సబ్ డివిజన్‌ల) ఏడీఈలు, ఏఈలు, ఫ్యూజ్ ఆఫ్‌కాల్ ఫోన్ నంబర్లు ఈ విధంగా ఉన్నాయి.

1	గోపాల్‌రావు, డీఈ, బోయినపల్లి డివిజన్	8712470325
2	శ్రీకాంత్‌రెడ్డి, ఏడీఈ/సీబీడీ బోయినపల్లి	8712470346
3	సీబీడీ ఫ్యూజ్ ఆఫ్ కాల్ బోయిన్‌పల్లి	8712470380
4	ఏఏవో/ఈఆర్‌వో బోయినపల్లి	8712470332
	బాలానగర్ సబ్ డివిజన్	
1	సూర్యప్రకాష్, ఏడీఈ ఆపరేషన్, బాలానగర్	8712470347
2	వీణ, ఏఈ, బాలానగర్	8712470383
3	రాణీభాయి, ఏఈ, ఫిరోజ్‌గూడ	8712470387
4	బాలానగర్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆపరేటర్	8712470552
	ఆర్‌ఆర్ నగర్ సబ్ డివిజన్	
1	సతీష్, ఏడీఈ ఆపరేషన్ ఆర్‌ఆర్‌నగర్	8712470349
2	అక్బర్, ఏఈ, ఐడీపీఎల్	8712470382
3	రాములు, ఏఈ ఆపరేషన్, ఆర్‌ఆర్‌నగర్	8712470384
4	ఐడీపీఎల్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆపరేటర్	8712470554
5	ఆర్‌ఆర్‌నగర్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆపరేటర్	8712470557
	బోయినపల్లి సబ్ డివిజన్	
1	హాక్, ఏడీఈ ఆపరేషన్ బోయినపల్లి	8712470348
2	మౌనికారెడ్డి, ఏఈ, న్యూ బోయినపల్లి	8712470385
3	అఖిల్, ఏఈ, ఓల్డు బోయినపల్లి	8712470386
4	ఓల్డు/ న్యూ బోయినపల్లి ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆపరేటర్	8712470559

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మరమ్మతు చేసిన తరువాత మ్యాన్‌హోల్

అల్లాపూర్, మే 23(ఆంధ్రజ్యోతి): 'నాణ్యత లేని నిర్మాణాలతో కుంగుతోన్న మ్యాన్‌హోళ్లు' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సిబ్బందితో వచ్చి మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఆంధ్రజ్యోతికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాడ్మింటన్ అభిమానులకు వేదికగా యాప్

రాయదుర్గం, మే 23(ఆంధ్రజ్యోతి): భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్లను, అభిమానులను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు ఫ్యాన్‌లీ యాప్‌ను రూపొందించారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ యాప్‌ను బ్యాడ్మింటన్ కోచ్, అర్జున అవార్డు గ్రహీత గోపీచంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాడ్మింటన్ ఇండియా పేరుతో దేశంలోని అగ్రశ్రేణి ఆటగాళ్లు, యువ ప్రతిభావంతులు, అభిమానులు ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఫ్యాన్‌లీ కమ్యూనికేషన్స్ ఇండియా ఫౌండర్ మాట్లాడుతూ.. దేశంలో బ్యాడ్మింటన్ క్రీడకు ఎంతో ఆదరణ లభిస్తున్నా, మొత్తం కమ్యూనిటీని కలిపే ఒక వేదిక ఇంత వరకు ఏర్పాటు కాలేదన్నారు. ఇప్పుడు ఫ్యాన్‌లీ ఆ లోటును తీర్చుతుందన్నారు. జాతీయ స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకు ఆటగాళ్లను అభిమానించే వారందరికీ ఫ్యాన్‌లీ ఒక ఇల్లుగా మారుతుందన్నారు. ఈ యాప్‌ను యాపిల్, గూగుల్ ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.



జోనల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎంసీపీఐ నాయకులు

ఓంకార్‌నగర్ బస్తీ సమస్యలు పరిష్కరించాలి

గచ్చిబౌలి, మే 23(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్‌నగర్ బస్తీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎంసీపీఐ నాయకులు జోనల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సర్కిల్ కార్యాలయంలో అనేకమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంసీపీఐ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు బస్తీప్రజలకు అనేక మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని, గెలిచిన తరువాత బస్తీవైపు చూడడం లేదన్నారు. ఓంకార్ బస్తీలో కనీస సౌకర్యాలు కల్పించాలని, తాగునీరు సరఫరా చేయాలని, మురుగు నీటి కాలువలు నిర్మించాలని కోరారు. అనంతరం జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యాప్‌ను ఆవిష్కరిస్తున్న బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్

బ్యాడ్మింటన్ అభిమానులకు వేదికగా యాప్

రాయదుర్గం, మే 23(ఆంధ్రజ్యోతి): భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్లను, అభిమానులను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు ఫ్యాన్‌లీ యాప్‌ను రూపొందించారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ యాప్‌ను బ్యాడ్మింటన్ కోచ్, అర్జున అవార్డు గ్రహీత గోపీచంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాడ్మింటన్ ఇండియా పేరుతో దేశంలోని అగ్రశ్రేణి ఆటగాళ్లు, యువ ప్రతిభావంతులు, అభిమానులు ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఫ్యాన్‌లీ కమ్యూనికేషన్స్ ఇండియా ఫౌండర్ మాట్లాడుతూ.. దేశంలో బ్యాడ్మింటన్ క్రీడకు ఎంతో ఆదరణ లభిస్తున్నా, మొత్తం కమ్యూనిటీని కలిపే ఒక వేదిక ఇంత వరకు ఏర్పాటు కాలేదన్నారు. ఇప్పుడు ఫ్యాన్‌లీ ఆ లోటును తీర్చుతుందన్నారు. జాతీయ స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకు ఆటగాళ్లను అభిమానించే వారందరికీ ఫ్యాన్‌లీ ఒక ఇల్లుగా మారుతుందన్నారు. ఈ యాప్‌ను యాపిల్, గూగుల్ ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

బైక్ చోరీలకు పాల్పడుతున్న ఆటోడ్రైవర్ అరెస్ట్

రాయదుర్గం, మే 23(ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా బైక్ చోరీలకు పాల్పడుతున్న ఆటోడ్రైవర్‌ను రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి 6 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్‌పూర్‌లో నివసించే ఆటో డ్రైవర్ మదన్‌కిషోర్ బైక్ చోరీలకు పాల్పడుతున్నాడు. శుక్రవారం ఉదయం అతడిని అరెస్టు చేసి విచారించగా కేపీహెచ్‌బీ, గచ్చిబౌలి, సంగారెడ్డి, రాయదుర్గం పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఆరు బైక్‌లు చోరీ చేసినట్లు గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే
- అభివృద్ధి పనులపై కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష

గచ్చిబౌలి, మే 23(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్ల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆదేశించారు. శుక్రవారం జోన్ పరిధిలోని పటాన్‌చెరువు, చందానగర్, యూసుఫ్‌గూడ, శేరిలింగంపల్లి సర్కిళ్ల అధికారులు, కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో చేపట్టాల్సిన, జరుగుతున్న పనులు, సమస్యల గురించి కార్పొరేటర్లు, అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. మధ్యలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలని, రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్.. పాల్గొన్న కార్పొరేటర్లు, అధికారులు

ప్రజల మన్ననలు పొందాలి

నాలాల్లో పూడికతీత పనులను సత్వరమే పూర్తి చేయాలని, డ్రైనేజీలో నుంచి తీసిన చెత్తను వెంటనే తరలించాలని అధికారులకు జడ్సీ హేమంత్ బోర్ఖడే సూచించారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని, విధుల్లో అలసత్వం వహించకుండా పనిచేయాలని అధికారులను కోరారు. అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఉపకమిషనర్లు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

హైదర్‌నగర్, మే 23(ఆంధ్రజ్యోతి): సెట్‌బ్యాక్‌ను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని జనప్రియనగర్ ఫేజ్-5 కాలనీవాసులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే గాంధీని వివేకానందనగర్‌లోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారులను తప్పుదోవపట్టించిన వారిపై చర్యలు తీసుకుని సెట్‌బ్యాక్‌ను తిరిగి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై కార్పొరేటర్, హైడ్రా కమిషనర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్, ఉపకమిషనర్, అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలిపారు. ఉపకమిషనర్ వచ్చి ఆక్రమించిన బిల్డర్‌ను కలిసి మాట్లాడుకోవాలని సూచించారు తప్ప సమస్యను పరిష్కరించలేదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీవాసులకు న్యాయం జరిగేలా చూస్తానని, ఆక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు జాగృతి వేణుగోపాల్‌రావు, శేఖర్‌రెడ్డి, రవికుమార్, రామ్‌కిషన్‌రావు, రామాంజనేయులు, చినబాబు, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు



మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరిస్తాం

హైదర్‌నగర్, మే 23(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ బృందావన్ కాలనీలో బాలాజీ బ్లిస్ వద్ద నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానికులు, అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాధాన్యతా క్రమంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, మే 23(ఆంధ్రజ్యోతి): రామాలయం విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హుడా ట్రేడ్‌సెంటర్, ఓల్డ్ లింగంపల్లి, సాయిబాబా ఆలయం వెనుక ప్రాంతంలో విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో గంగారం, మంజీర పైపులైన్ రోడ్డు, గంగారం మెయిన్‌రోడ్డు, ఇంజనీరింగ్ ఎన్‌క్లేవ్‌లో విద్యుత్ ఉండదన్నారు.

ఎంఐజీకాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో..

భెల్‌కాలనీ మే 23(ఆంధ్రజ్యోతి): ఎంఐజీకాలనీ 33కెవి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్‌లైన్ ఆధునీకరణ పనులు, నూతన కేబుల్ ఏర్పాటు కారణంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఓల్డ్‌ఎంఐజీ కాలనీ, విద్యుత్ నగర్, ఏబీకాలనీ, హుడాకాలనీ, ఇందిరానగర్, తెల్లాపూర్, ఫైఫేర్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శివశంకర్ తెలిపారు. అదే విధంగా ఉస్మాన్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని డబుల్‌బెడ్‌రూమ్ నివాసాలు, శిల్పా వెంచర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.



ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న నటులు

హైటెక్స్‌లో సినీ తారల సందడి

హైటెక్ సిటీ, మే 23(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ హైటెక్ సిటీ హెచ్ఐసీసీలో సినీతారలు తళుక్కుమన్నారు. శుక్రవారం నుంచి ఈ నెల 25 వరకు ఓ హోటల్‌లో జరగనున్న ఎగ్జిబిషన్‌ను సినీతారలు మాల్వి మల్హోత్రా, స్రవంతి చోకరోపు, శుభశ్రీ రాయగురు హాజరై ప్రారంభించారు. ట్రెండింగ్ సమ్మర్ ఫ్యాషన్స్, వెడ్డింగ్ వేర్, బ్రైడల్ వేర్, డిజైనర్ వేర్, జ్యువెలరీ అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

రోడ్డుపై మురుగుతో ప్రజల ఇబ్బందులు

గచ్చిబౌలి, మే 23(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో మురుగునీరు రోడ్లపై పారుతోంది. ప్రేమ్‌నగర్ పోచమ్మ దేవాలయం వీధిలో వారం రోజులుగా మురుగు నీరు పారుతుందని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన భరించలేకపోతున్నామని, దోమలు, ఈగల బెడద తీవ్రంగా ఉందని వాపోతున్నారు. ఈ విషయాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు వివరించినా పట్టించుకోవడం లేదన్నారు. వర్షం పడితే ఈ సమస్య మరింత పెరుగుతుందని, సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా కృషి



సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీ పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ జగన్

కుత్బుల్లాపూర్, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నామని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్ అన్నారు. డివిజన్ పరిధిలోని కూన మహాలక్ష్మి నగర్‌కు చెందిన జోడు సురేఖ, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని శ్రీసాయి నగర్‌కు చెందిన ఎం.శాంత అనారోగ్యంతో బాధ పడుతూ వైద్య ఖర్చులకు ప్రభుత్వ సాయం అందించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన సురేఖ, శాంతలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2.70 లక్షలు మంజూరు చేయించారు. కార్పొరేటర్ జగన్, బాచుపల్లి మాజీ కార్పొరేటర్ రవికిరణ్‌లు శుక్రవారం చింతల్‌లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీ పత్రాలను అందజేశారు. బొబ్బ శ్రీనివాస్ పాల్గొన్నారు.



వాహనదారునికి హెల్మెట్ పెడుతున్న అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు

సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ అవసరం

పేట్‌బషీరాబాద్, మే 23 (ఆంధ్రజ్యోతి): సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ ఎంతో అవసరమని అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు అన్నారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుచిత్ర చౌరస్తాలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను పోలీసులు, ఏఆర్ రోడ్డు సర్వే ప్రైవేట్ ఇండియా సభ్యులతో కలిసి సీఐ అవగాహన కల్పించారు. అనంతరం వారికి హెల్మెట్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, రోడ్డుపై ప్రయాణించే ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పోలీసులు, ఏఆర్ రోడ్డు సర్వే సభ్యులు పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ మండల సీపీఐ నూతన కార్యవర్గం ఎన్నిక

జీడిమెట్ల,మే23(ఆంధ్రజ్యోతి): సీపీఐ కుత్బుల్లాపూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నిర్వహించిన పార్టీ 4వ మహాసభలో నూతన కార్యదర్శిగా స్వామి, సహాయ కార్యదర్శులుగా హరినాథ్‌రావు, రాములు, కోశాధికారిగా సదానంద్‌ను ఎనుకున్నారు.నూతన కమిటీ సభ్యులు మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు యూసుఫ్ అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలని కోరారు.

జోరుగా పేకాట క్లబ్బులు!

- ఆదివారం వస్తే పేకాటరాయుళ్ల కోలాహలం
- చేతులు మారుతున్న లక్షల రూపాయలు
- పట్టించుకోని పోలీసులు



జీడిమెట్ల, మే 23 (ఆంధ్రజ్యోతి): ఆదివారం వస్తే అక్కడ పేకాట రాయుళ్ల కోలాహలం నెలకొంటుంది. ఒక పక్క డీసీపీ కార్యాలయం, మరోపక్క ఎస్‌ఓటీ, సీసీఎస్ కార్యాలయాలు.. కూతవేటు దూరంలో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఉన్నా.. ఎలాంటి భయం లేకుండా వీరు పేకాటాడుతున్నారు. నిత్యం పహారాలో నిర్వహిస్తున్న ఈపేకాట శిబిరాలకు కొందరు స్థానిక అధికారులు, సిబ్బంది అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ పేకాట క్లబ్బుల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని తెలిసింది.

నిర్మానుష్య ప్రాంతంలో..

ఇదెక్కడో నగర శివారులో కాదు.. కుత్బుల్లాపూర్‌లోని హెచ్‌ఎంటీ జంగల్‌లో ఈ పేకాట క్లబ్బులను నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు జనంతో కళకళలాడిన హెచ్‌ఎంటీ కంపెనీ మూతపడిన తర్వాత ఆ కంపెనీ కాలనీలో జనసంచారం తగ్గిపోయింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో చెట్లు పెరిగిపోయి అడవిని తలపిస్తోంది. దీనిని ఆసరా చేసుకొని ఈపేకాట రాయుళ్లు హెచ్‌ఎంటీ ప్రాంతంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, చర్చి సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో దర్జాగా పేకాట స్థావరాలను నిర్వహిస్తున్నారని స్థానికులు తెలిపారు.

కూతవేటు దూరంలోనే పోలీసు కార్యాలయాలు

పోలీస్ కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఈ దందా కొనసాగుతున్నా ఉన్నతాధికారుల దృష్టికి రాకపోవడం విడ్డూరంగా ఉంది. ఉన్నతాధికారులకు తెలిసే ఈ దందా జరుగుతుందనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కూడా ఈ పేకాట క్లబ్బులు జోరుగా సాగుతున్నాయి. గతంలో షాపూర్‌నగర్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో పేకాటాడుతుండగా పోలీసులు దాడి చేయగా పెద్దఎత్తున డబ్బు దొరికినా పోలీసులు ఆ విషయం బయటకు రాకుండా నొక్కిపెట్టినట్టు తెలుస్తోంది.

- గాజులరామారం, ఎస్ఆర్ నాయక్ నగర్, బాలాజీలేఅవుట్, రామిరెడ్డినగర్, సూరారంకాలనీ, విశ్వకర్మ కాలనీ, చింతల్, షాపూర్‌నగర్ ప్రాంతాల్లోని పలు ప్రాంతాల్లో కూడా పేకాట శిబిరాలు నడుస్తున్నాయని స్థానికులు చెప్తున్నారు. అదే విధంగా షాపూర్‌నగర్, జీడిమెట్ల, చింతల్, సుచిత్ర ప్రాంతాల్లోని హోటళ్లు, లాడ్జీల్లోనూ పేకాట జోరుగా సాగుతోందని తెలిసింది. అన్నీ తెలిసి కూడా సంబంధిత అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సైబరాబాద్ కమిషనర్ స్థాయి అధికారి కుత్బుల్లాపూర్ ప్రాంతంలో సాగుతున్న పేకాట స్థావరాలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఉమెన్ ట్రీస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వనాయక్

ప్రతీ మహిళ పది మొక్కలను నాటాలి

దుండిగల్, మే 23 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు వద్ద 'అమృత మిత్ర వాటర్‌బాడీ 2.0 ఉమెన్ ట్రీస్' కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వనాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పొదుపు సంఘం సభ్యులు చెరువులను సందర్శించారు. చెరువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ బ్యాన్, జూట్ బ్యాగ్‌లను వాడాలని ఆ ప్రాంత వాసులకు వారు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతీ మహిళ పది మొక్కలను నాటాలని కమిషనర్ సూచించారు. అంతక ముందు మహిళా పొదుపు సంఘం సభ్యులతో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సీఓ మంజుల, మహిళా రిసోర్స్ పర్సన్స్, మహిళా పొదుపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటేందుకు స్థలాల ఎంపిక

పేట్‌బషీరాబాద్, మే 23 (ఆంధ్రజ్యోతి) : 'అమృత మిత్ర వాటర్‌బాడీ 2.0 ఉమెన్ ట్రీస్' కార్యక్రమంలో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటేందుకు పొదుపు సంఘాల సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్‌తో కలిసి కమిషనర్ కృష్ణారెడ్డి పలు ప్రాంతాలను పరిశీలించారు. దూలపల్లిలోని లింగయ్య చెరువు ప్రాంతంలో జూన్ నెలలో మొక్కలను నాటే స్థలాలను ఎంపిక చేశారు. గతంలో నాటిన మొక్కలు ఎలా ఉన్నాయని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.



రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలు

రోడ్డు వేసి.. స్తంభాలు వదిలేశారు!

- నిరుపయోగంగా మారిన రహదారి

గాజులరామారం, మే 23 (ఆంధ్రజ్యోతి): ముందు చూపు లేకుండా అధికారులు చేపట్టిన పనితో లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. వాహనదారులకు, ప్రజలకు ఉపయోగపడాల్సిన రోడ్డు అలంకార ప్రాయంగా మారింది. గాజులరామారం గ్రామ చౌరస్తా నుంచి హెచ్‌పీ పెట్రోల్ బంక్, రాంకీ అపార్ట్‌మెంట్ మూల మలుపు వరకు అధికారులు ఈ మధ్య కాలంలో కొత్తగా రోడ్లను నిర్మించారు. అయితే, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు జరపకుండా.. అలాగే ఉంచి నిర్మించడంతో రోడ్డు నిరుపయోగంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి పక్కకు ఏర్పాటు చేసి రోడ్డును వినియోగంలోకి తీసుకురావాలని గాజులరామారం గ్రామస్తులు కోరారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి



వైద్య సిబ్బందితో కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి

పేట్‌బషీరాబాద్, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి అన్నారు. డివిజన్‌లోని జీడిమెట్ల గ్రామంలోని బస్తీ దవాఖానాలో నిర్వహించిన అతిథి జన ఆరోగ్య కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తారా చంద్రారెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలం రానున్న నేపథ్యంలో దవాఖానాకు వచ్చే ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాజు,శ్రావణ్, డాక్టర్ అనుపమ, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ అభిమానులకు వేదికగా యాప్



యాప్‌ను ఆవిష్కరిస్తున్న బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్

రాయదుర్గం, మే 23 (ఆంధ్రజ్యోతి): భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్లను, అభిమానులను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు ఫ్యాన్‌లీ యాప్‌ను రూపొందించారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ యాప్‌ను బ్యాడ్మింటన్ కోచ్, అర్జున అవార్డు గ్రహీత గోపీచంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాడ్మింటన్ ఇండియా పేరుతో దేశంలోని అగ్రశ్రేణి ఆటగాళ్లు, యువ ప్రతిభావంతులు, అభిమానులు ఒకే డిజిటల్ వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఫ్యాన్‌లీ కమ్యూనికేషన్స్ ఇండియా ఫౌండర్ మాట్లాడుతూ.. దేశంలో బ్యాడ్మింటన్ క్రీడకు ఎంతో ఆదరణ లభిస్తున్నా, మొత్తం కమ్యూనిటీని కలిపే ఒక వేదిక ఇంత వరకు ఏర్పాటు కాలేదన్నారు. ఇప్పుడు ఫ్యాన్‌లీ ఆ లోటును తీర్చుతుందన్నారు. ఈ యాప్‌ను యాపిల్, గూగుల్ ప్లేస్టోర్‌లో డైన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

విద్యుత్ బిల్లు పేరుతో మోసం

- పోలీసులకు ఆర్మీ అధికారి ఫిర్యాదు

బంజారాహిల్స్, మే 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ బిల్లు బకాయి చెల్లించాలంటూ సైబర్ నేరగాళ్లు విశ్రాంత ఆర్మీ అధికారిని మోసం చేశారు. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్.10 ఎంపీ, ఎమ్మెల్యే కాలనీలో నివసించే ఘన్‌శ్యాంపాండే విశ్రాంత ఆర్మీ అధికారి. మూడు రోజుల క్రితం ఆయనకు ఓ వ్యక్తి ఫోన్ చేసి విద్యుత్ బిల్లు బకాయి ఉందని చెప్పాడు. వెంటనే చెల్లించాలని లింక్ పంపించగా, దాని ద్వారా రూ.46 వేలు చెల్లించాడు. కొద్దిసేపటి తర్వాత ఆ లింక్ సైబర్ నేరగాళ్లు పంపించిందని తెలిసింది. ఆయన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గాజులరామారం, మే 23 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని ఉషోదయ, శ్రీనివాసనగర్ కైలాస్ హిల్స్ 11 కేవీ ఫీడర్లల్లో మరమ్మతుల కారణంగా శనివారం ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ చైతన్య భార్గవ్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బాలాజీ లే-అవుట్, తత్వా స్కూల్ లైన్, వీఎస్ఆర్ అపార్టుమెంట్, గాజులరామారం ప్రాంతాల్లో కరెంట్ ఉండదన్నారు.

- శ్రీరామ్ నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, ఉమాదేవి నగర్, ఎన్టీఆర్‌నగర్, కైలాస్‌హిల్స్ ఫీడర్లలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.
- షాపూర్‌నగర్: సత్యం ఐడీఏ దూలపల్లి, ఇండియన్ ఆయిల్, దూలపల్లి ఎస్ఎస్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ కృష్ణ తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీకృష్ణ కాలనీ, సారెగూడెం, సాయిబాబా కాలనీ, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు డబుల్ బెడ్‌రూమ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.